# వర్కింగ్ జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి

## -డబ్ల్యూజేఐ ఉగాది పంచాంగం ఆవిష్కరించిన అదనపు కలెక్టర్..




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,పెర్క .నీరజ్(ఎన్ 45 న్యూస్):వర్కింగ్ జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ అన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) రూపొందించిన శ్రీవిశ్వావసు నామ సంవత్సర పంచాంగ డైరీని ఆవిష్కరించిన ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా నిలుస్తూ సమస్యలను వెలుగులోకి తేవడంతో పాటు, ప్రభుత్వ పథకాల అభివృద్ధి ఫలాలను లబ్దిదారులకు చేరవేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు రాణాప్రతాప్ రజ్జాభయ్య మాట్లాడుతూ, జర్నలిజాన్ని నమ్ముకుని కడుపేదరికాన్ని అనుభవిస్తున్న జర్నలిస్టులకు డబ్ల్యూజేఐ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహ కార్యనిర్వహణ కార్యదర్శి బెజ్జంకి నరేష్, నాయకులు ఎర్రోజు వేణుగోపాల్, జంగ సంపత్, రేవెల్లి తిరుపతి, పూసాల వెంకటేష్, మంథని క్రిష్ణ, పెర్క నీరజ్, తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన జడ్జి:

# దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి.

- ఇల్లందు(ఎన్ 45 న్యూస్) ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు కక్షిదారుల దాహార్తి తీర్చడం కోసం ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినారు. ఈ





కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ దూర ప్రాంతం నుంచి కోర్టు వచ్చే కక్షిదారులు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ముఖ్యంగా వయోవృద్ధులు, పిల్లలు మంచినీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. మున్ముందు ఎండ తీవ్రత ఎక్కువ పెరిగే అవకాశాలు ఉన్నందున కక్షి దారులు మంచినీటి కోసం ఈ చలివేంద్ర సౌకర్యాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా వారు తెలిపినారు.. ఈ కార్యక్రమంలో జడ్జి తో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాంపల్లి ఉమామహేశ్వరరావు , ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, , సంయుక్త కార్యదర్శి సిహెచ్ నవీన్, సీనియర్ న్యాయవాదులు, పెద్దూరి వెంకట నరసయ్య, దంతాల ఆనంద్, కొండ నారాయణ , కలవల సుధాకర్ , టి. మహేశ్వరరావు, పి. జయ ప్రకాష్ , బి.రవికుమార్, పి.ధనంజయరావు, కోర్టు సిబ్బంది,పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.